# ఉమ్మడి వరంగల్ తరంగాలు

హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు


తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




## శ్రీకృష్ణావతారంలో భద్రకాళి అమ్మవారు





**తరంగాలు ప్రతినిధి/వరంగల్** :శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఓరుగల్లు శ్రీ భద్రకాళి దేవాలయంలో సోమవారం శ్రీకృష్ణ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ద

2

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ



**తరంగాలు ప్రతినిధి/వరంగల్** :ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ ప్రజలను కోరారు.సోమవారం పగిడిపల్లి పట్టణంలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ పరామర్శించి తగు చికిత్సలు అందించి మునిసిపాలిటీ సిబ్బందిచే పరిసరాల పరిశుభ్రత పర్యవేక్షించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తో ఇంటింటి సర్వే చేయించి జ్వరగ్రస్తులకు తగిన చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయన

2



## పాలకుల అండతోనే......
# భూకబ్జాలు

3



## కుటుంబ సభ్యులు.........
# ఉన్నారని గుర్తించండి

వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట**:వివిధ పనులు,అవసరాల కోసం బయటికి వెళ్లే సమయంలో ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలని,ఇంటివద్ద మీ కుటుంబ సభ్యులు ఉన్నారని... మీకోసం ఎదురు చూస్తుంటారనే విషయాన్ని గుర్తుంచుకొని వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో రోడ్డు భద్రతపై ఏసిపి

2

## అల్ఫోర్స్ పాఠశాలలో
# శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట** :కృష్ణజన్మాష్టమి హిందు ఇతిహాసాలలో శ్రీమహావిష్ణు ఎనిమదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఆనందోత్సవాల మధ్య శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్

2

# శ్రీకృష్ణావతారంలో భద్రకాళి అమ్మవారు

(మొదటి తరువాయి)

పూజలు నిర్వహించారు.

## అమ్మవారికి వెండి గంగాలం బహుకరణ

శ్రీ కృష్ణాష్టమి ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, దాస్యం విజయభాస్కర్ - రేవతి దంపతులు అమ్మవారి ప్రత్యేక పూజలు నిమిత్తం రెండు కిలోల వెండితో గంగాలం చేయించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే, దాస్యం విజయభాస్కర్ - రేవతి దంపతులు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు చేసారు. ముందుగా ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి కి రెండు కిలోల వెండితో చేయించిన గంగాలాన్ని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ దంపతులు అందజేశారు. అనంతరం ఆర్చకులు మాజీ ఎమ్మెల్యే దంపతులకు తీర్థ, ప్రసాదాలు అందజేసి అమ్మవారి ఆశీర్వాదములు అందజేశారు.

# అల్ఫోర్స్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

(మొదటి తరువాయి)




రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి దే ది వ్య మా న ం గా ఎ ే డ ు క ల న ు ప్రా ర ం భి ం చా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండుగను వివిధ పేర్లతో జరుపుకుంటారని తెలుపుతూ ఈ పర్వదినాన భక్తులు మధ్యాహ్నం ఉపవాసం పాటించి, సాయంకాలాన శ్రీకృష్ణున్ని చాలా గొప్పగా ఆరాధిస్తారని తెలిపారు.శ్రావణమాసం లో లభించే వివిధ రకాల పండ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు తదీతర ప్రసాదాలు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించడంతో సుఖవంతమైన జీవితంతోపాటు శాంతి నెలకొంటుందని చెప్పారు.శ్రీకృష్ణుడి జన్మస్థలమైన మధురలో స్వామి వారికి ప్రీతి పాత్రమైన బృందావనంలో ఆకాశమే హద్దుగా విద్యుత్ దీపకాంతుల మధ్య, సుగంధ భరితమైన పుష్పాలతో, వల పంచామృతాలతో, సుగంధద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వేడుకగా నిర్వహించి వివిధ రకాల ప్రసాదాలను భక్తులకు పంపిని చేసి వారికి ఆశీస్సులు అందజేస్తారని చెప్పారు.పాఠశాలలో సైతం విద్యార్థులో భక్తిభావాన్ని పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలను చేపటుతునట్లు తెలిపారు.అందులో భాగంగా శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. సుమారు 150 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు.విద్యార్థులు ప్రదర్శించినటువంటి జైశ్రీకృష్ణ జైశ్రీకృష్ణ, హరేకృష్ణ హరేకృష్ణ, మధురాదిపతే కృష్ణ తదితర నృత్య ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి.ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి శ్రీకృష్ణుని జన్మ వృతాంతం విరణ నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబసభ్యులు ఉన్నారని గుర్తించండి

(మొదటి తరువాయి) అ ం బ టి

నర్సయ్య,సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ వాహనదారులకు,ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామస్తులందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు.అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరిగి





అమూల్యమైన జీవితాలను కోల్పోవాల్సి వస్తున్నదని,ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు.ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే తలకు తీవ్ర గాయాలై మృతి చేసినట్లు తెలిపారు.మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యొద్దని, జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు.ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది

# ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే కఠిన చర్యలు

**మడికొండ సిఐ పుల్యాల కిషన్**




**తరంగాలు ప్రతినిధి /హనుమకొండ** :రౌడీ షీటర్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా సోమవారం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 13 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కుటుంబ విషయాలలో భూతగాదాలలో తల దూర్చరాదని, మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, హింసకు గురిచేసినా తక్షణ చర్యలు తీసుకుని పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు.రౌడీషీటర్ గా పేరొందిన వారిపై నిరంతరం నిఘా పెడతారని,ఏ చిన్న తప్పు చేసినా ఊరుకోమని, మారకపోతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దివ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుడికి ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శ

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**వరంగల్ 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి తహెర్ ఇటివల అస్వస్థతకు గురైన విషయం తెలుసుకొని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుకుని పరామర్శించారు.వీరితో పాటు మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్,కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు కత్తెర లక్ష్మణ్, జన్ను రవి,సర్వేషం, దుపం



సంపత్, జరితి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను వేణు,యూత్ కాంగ్రెస్ నాయకులు వరుణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురయ్య, రామ యాదగిరి, బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ వాతావరణంలో మార్పు వలన అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని,వాటిని అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి గ్రామంలో తండలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని,జిల్లాలోని డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రత చేయించడంతోపాటు క్యాంపులను పర్యవేక్షిస్తున్నారు. ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన పరీక్షలు చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :** తను ఆటో ఎక్కి తన ఆటోలో విడిచి వెళ్లిన బంగారు ఆభరణాలు, డబ్బులను ఇంతే జార్గంజ్ పోలీసులకు అప్పగించి ఆటో డ్రైవర్ కదిరాల కిరణ్ తన నిజాతిని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే కాశిబుగ్గకు చెందిన కదిరాల కిరణ్ ఆటో డ్రైవర్ సోమవారం ఉదయం తన ఆటోలో కాశిబుగ్గ శివాలయం దగ్గర ఒక మహిళ ఆమె కుటుంబ సభ్యులతో తన ఆటో లో ఎక్కి హనుమకొండ పెట్రోల్ బంక్ దగ్గర దిగినట్టు తెలిపాడు.దిగే సమయంలో ఆ మహిళ ఆటోలో తన బ్యాగు మరిచిపోయింది.గమనించిన ఆటో డ్రైవర్ కిరణ్ వెంటనే ఇంతే జార్గంజ్ పోలీసులకు తీసుకొచ్చి బ్యాగులు అందజేశాడు.బ్యాగులో చూస్తే ఆ మహిళలకు సంబంధించి సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు, మూడు జతల చెవి కమ్మల తో పాటు 17,500 రూపాయలు ఉన్నాయి.అయితే ఎలాంటి ఫిర్యాదు అందలేదని వారిని గుర్తించి వారి వస్తువులు వారికి అప్పగిస్తామని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ కిరణ్ ని పోలీసులు ఎస్సై లు వెంకన్న, రాజు లు అభినందించారు



# పాలకుల అండతోనే భూకబ్జాలు

### భూమిలేని పేదలు అధిక శాతం సామాజిక తరగతులే

### భూ పోరాటాలే పేదలకు భూములు దక్కేలా చేస్తాయి

### బిఎల్ఎఫ్ ఉమ్మడి జిల్లా భూ సదస్సులో రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** పేదలకు చెందాల్సిన వివిధ రకాల ప్రభుత్వ భూములు పాలకుల కను సన్నల్లోనే కబ్జాల గురవుతున్నాయని పోరాటాల ద్వారానే పేదలు భూములను హక్కులను సాధించుకోవాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సు జిల్లా కన్వీనర్ నర్ర ప్రతాప్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ ఆవరణలో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా భూమి,బుక్తి,విముక్తి కోసం పోరాడి భూములను సాధించుకుంటే నేడు కూడా స్వరాష్ట్ర పాలనలో భూమికోసం పోరాడాల్సిన దుస్థితి నెలకొనడం సిగ్గుచేటు అన్నారు. దళితులు, గిరిజనులు,బీసీలు, మైనార్టీలు అధిక శాతం భూమిలేని నిరుపేదలుగా శ్రమజీవులుగా కనీస సౌకర్యాలు అందని సామాజిక తరగతులుగా జీవిస్తున్నారని ఇందుకు ప్రధాన కారణం అగ్ర వర్ణ కుల పాలకుల విధానాలే అని అన్నారు. అధికార మార్పిడిలు జరిగిన దోపిడి విధానాలు మారటం లేదని ఏవో కొన్ని ఉచిత సంక్షేమ పథకాలు అని ప్రవేశపెట్టి జీవనాధారంగా నిలవాల్సిన భూమి ఉపాధి విద్యా వైద్యం అందకుండా చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఉత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్న శ్రమజీవులు అయినా బడుగు బలహీన వర్గాలు ఏకమై భూములను హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ క్రమంలో పాలకవర్గాల మెడలు వంచేలాగా ప్రజలను కదిలించి పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ చరిత్రలో పోరాడకుండా భూమి దక్కిన దాఖలాలు లేవని పాలకులు ఎప్పుడు దోపిడిదారుల కబ్జాదారుల పక్షాన నిలుస్తారని పేదలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తారని ఇలాంటి పరిస్థితుల్లో నీతిగా నిజాయితీగా పేదల పక్షాన సామాజిక తరగతులు అందరికీ భూములు దక్కేలా కార్యకర్తలు పోరాడాలని ఆ దిశలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి, హంసారెడ్డి ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు మారోజు సునీల్, వంగల రాగసుధ, నీల రవీందర్, కుసుంబ బాబూరావు, కనకం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా...

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** జాతీయ ఆరోగ్య మిషన్ లో గత చాలా సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను 17514 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వెంటనే క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని కోరారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ జాతీయ ఆరోగ్య మిషన్ లో సేవలు వినియోగించుకుంటున్న ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు మాత్రం ముందుకు రావకపోవడం దారుణమన్నారు. దీంతో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా అన్ని క్యాడర్స్ ను 510 జీవో వర్తింప చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4000 వేల మందికి గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అన్యాయం చేసిందని వెంటనే 4000 మందికి న్యాయం చేసి 4000 మందికి 510 జీవో అమలయ్యేలా చర్యలు వెంటనే ప్రభుత్వం తీసుకోవాలన్నారు, సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం వెంటనే ప్రకటించాలని , హెచ్.ఆర్. పాలసీ ఉద్యోగులందరికీ వర్తింపజేయాలి, ఎన్ హెచ్ ఎంలో 2018 నుండి 2024 వరకు అన్ని క్యాడర్లు అందరికీ 510 జీ వో ప్రకారం జీతాలు పెంచి విడుదల చేయాలి, పెండింగ్ లో ఉన్న 7 నెల పీ ఆర్ సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలి, మహిళా ఉద్యోగులకు 180 రోజులతో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్స్ చేయాలి, బేసిక్ పే పెంచాలి, ప్రతి నెల 1వ తేదీ న వేతనాలు చెల్లించాలి, ఉద్యోగులకు 30 శాతం వెయిటేజ్ మరియు కోవిడ్ 19 లో పనిచేసిన ఉద్యోగులకు 20శాతం అదనపు వెయిటేజ్ ఇస్తూ ఉద్యోగులను భర్తీ చేయాలి, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 సాధారణ సెలవులు ఉద్యోగులందరికీ మంజూరు చేయాలి, హెల్త్ కార్డ్స్ , హెల్త్ ఇన్సూరెన్స్ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ వర్తించే విధంగా తీసుకురావాలి, ఎన్ హెచ్ ఎం లో 65 సంవత్సరాలు నిండినవారికి రిటర్మెంట్ ప్రకటించి ఉద్యోగి ప్రతి నెలకు పెన్షన్ 25000 ఇచ్చేటట్టుగా ప్రభుత్వం కృషి చేయాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగి విధి నిర్వహణలో మరణిస్తే వారి ఇంట్లో ఒక్కరికి 6 నెలలలోపు కారుణ్య నియామకం చేయాలి , ఇప్పటికే పలు రాష్ట్రాలు జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసింది. రెగ్యులరైజ్ చేసిన రాష్ట్రాల హర్యానా , పంజాబ్, మహారాష్ట్ర ,ఝూర?ండ్, మణిపూర్, మధ్యప్రదేశ్ , రాష్ట్రాల్లో ఉద్యోగలును రెగ్యులర్ చేశారు కావున తెలంగాణ రాష్ట్రంలో కూడా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు అందరనీ రెగ్యులర్ చేయాలని రామ

# వర్దన్నపేటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాస్టమి వేడుకలు

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** వర్దన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని బొడ్రాయి వద్ద యాదవ సంఘం అధ్యక్షులు సిలివేరు కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాస్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు కలకోట గోపాలాచార్యులు వేద మంత్రముల మధ్య శ్రీ కృష్ణుడికి టెస్కాబ్ చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని మార్నెని రవీందర్ రావు ప్రారంభించారు. వర్దన్నపేట మున్సిపల్ పట్టణం లోని మహిళలు,యువకులు, పట్టణ ప్రజలు,



పట్టణ పుర ప్రముఖులు, అధిక సంఖ్యలో పాల్గొని పట్టణ యువకుల కేరింతలతో ఆనందోత్సవాల మధ్య ఉట్టి కొట్టె కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పలువురు చిన్నారులు శ్రీ కృష్ణుడు, రాధా,గోపిక వేషాధారణతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఏలెందర్ రెడ్డి, వర్దన్నపేట ఎస్సైలు ప్రవీణ్ కుమార్ , రెండవ ఎస్సై రాజు, కౌన్సిలర్స్ మంచాల రామకృష్ణ యాదవ్ ,సమ్మెట సుదీర్, తోటకూరి రాజమణి, యాదవ సంఘం నాయకులు బక్కతట్ల దూడాలు యాదవ్, గండు సమ్మయ్య యాదవ్,బక్కతట్ల రాజు యాదవ్, చందు సాయిలు యాదవ్, కందుగుల నర్సయ్య యాదవ్,సిలివేరు శ్రీధర్ యాదవ్,సీతాలే చంద్రశేఖర్ యాదవ్, బక్కతట్ల చిన్న లింగయ్య యాదవ్, మద్దెబోయిన సోమయ్య యాదవ్, సింగరబోయిన కృష్ణమూర్తి యాదవ్,రాజబోయిన చిన్న మల్లయ్య యాదవ్,రాజబోయిన ఎర్ర మల్లయ్య యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, పెద్దబోయిన కొమురయ్యయాదవ్,జక్కుల సాయి యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు




**జనగామ జిల్లా తరంగాలు ప్రతినిధి** జఫర్గడ్ :మండల కేంద్రంలోని నల్లతీగల వెంకటస్వామి అనారోగ్యంతో మరణించగా వారిని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారితో పాటుగా మండల నాయకులు అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు తదితరులుఉన్నారు.

## వర్ధన్నపేట సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు




తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:వర్ధన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్ రావుని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,జిల్లా సీనియర్ నాయకులు నాంపల్లి రవీందర్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు

## స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో శ్రీ కృష్ణామి వేడుకలు



**తరంగాలుప్రతినిధి/వరంగల్:** అనురాగ్ హేల్పింగ్ సొసైటీ ఆద్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి శ్రీ కృష్ణ అష్టమి పండుగ సందర్భంగా హన్మకొండ లోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లల మద్య హన్మకొండ ఏసిపి కే. దేవేందర్ రెడ్డి, కేయు పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిధులుగా పిల్లల తో కలిసి ఉట్టి కొట్టి వేడుకలు ప్రారంభించారు. పిల్లలు, కృష్ణుడు, గోపికల వేషధారులైన ఆట పాటలతో అలరించారు. డం ఆనందం గా సంతృప్తిగా ఉందని, గాల ఇక్కడ ఉన్న పిల్లల కు ప్రతి ఒక్కరూ తోచిన మేర సహాయ సహకారాలు అందించా లని కోరారు. ఈ కార్యక్రమంలో సుచరిత రాజేందర్ రెడ్డి వసుధ, హరిత సిబ్బంది పాల్గొన్నారు.